# విద్యను వ్యాపారం చేస్తే చూస్తూ ఊరుకోం

### శ్రీ చైతన్య గుర్తింపు రద్దు చేయాలి
### డీఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ







**కమలాపురం, జూలై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో ఉన్న శ్రీ చైతన్య హై స్కూల్ కు డెమోక్రాటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకులు పాఠశాలకు వెళ్లగా యజమాన్యం అక్రమంగా నియమ నిబంధనల కు విరుద్ధంగా విద్యను వ్యాపారం చేస్తున్నారని డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య హై స్కూల్ ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా యూనిఫార్మ్ టై,బెల్ట్,స్పోర్ట్స్ యూనిఫామ్,సాక్సులు, బ్యాగులు అధిక ధరలకు అమ్ముతూ విద్యను వ్యాపారం చేస్తున్నారని ప్రశ్నించిన విద్యార్థి సంఘాలపై ఏం చేస్తారో చేసుకోండి దురుసుగా ప్రవర్తిస్తున్నారని అని అన్నారు. మరియు కనీస మౌలిక సదుపాయాలు ఈ పాఠశాలలో లేవని వ్యాన్ డ్రైవర్లకు లైసెన్స్ లేదు మరియు ఒక వ్యాన్ కు ఫిట్నెస్, ఫైర్ సేఫ్టీ లేదు అని అన్నారు. కమలాపూర్ మండలంలో ఇదంతా జరుగుతున్న విద్యాశాఖ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల రెండంతస్తుల భవనంకు సరైన మెట్లు లేవని మెట్లకు ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరూ బాధ్యులని ప్రశ్నించారు. వెంటనే ఎంఈఓ కి సమాచారం ఇవ్వగా వారు వచ్చి యూనిఫార్మ్ స్టేషనరీ వస్తువులు అమ్ముతున్న గదికి సీజ్ చేశారని తెలియజేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఇలాంటి పాఠశాలలను గుర్తించి గుర్తింపు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శశిధర్, వెంకటేష్, అభినయ్,గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.


# పరకాలలో జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా డా. సిరంగి సంతోష్ కుమార్‌కు బీజేపీ ఘన సత్కారం



**పరకాల, జూలై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా పరకాల ప్రముఖ వైద్యులు, బీజేపీ రాష్ట్ర నాయకులు డా. సిరంగి సంతోష్ కుమార్‌ను బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, వైద్య వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా సేవా ధర్మంగా భావిస్తూ ప్రజలకు నిస్వార్థ వైద్య సేవలు అందిస్తున్న డా. సిరంగి సంతోష్ కుమార్ సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు.అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ఆరోగ్య సేవలను సామాన్య ప్రజలకు చేరువ చేస్తున్నారని పేర్కొన్నారు. వైద్య సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న ఆయన సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.భవిష్యత్తులోనూ ఇదే సేవా స్ఫూర్తితో మరింత మంది ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ డా. సిరంగి సంతోష్ కుమార్‌కు జాతీయ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. జయంతిలాల్, పరకాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుక్కల విజయ్ కుమార్, కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్, బాసాని సోమరాజు, మెంతుల సురేష్, సూధమల్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# శతవసంతాలు పూర్తి చేసుకున్న ప్రముఖ కవి రామిశెట్టి రోశయ్యకు ఘన సన్మానం

### సాహిత్య సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకం: ఆకుల గాంధీ, మున్నూరుకాపు ప్రముఖులు




**మధిర, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** దతెలుగు సాహిత్య రంగానికి విశిష్ట సేవలందించిన ప్రముఖ కవి, మధిర వాస్తవ్యులు రామిశెట్టి రోశయ్య శతవసంతాలు (100వ జన్మదినం) పూర్తి చేసుకున్న సందర్భంగా మున్నూరుకాపు ప్రముఖులు ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మధిరలోని దెందుకూరువిజయవాడ రోడ్డులో ఉన్న ఎస్.ఆర్. గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషుల సమక్షంలో శతజయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. 1926 జూలై 1న జన్మించిన రామిశెట్టి రోశయ్య నిండునూరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం తదితరులు పాల్గొని రామిశెట్టి రోశయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఆయన సతీమణి హైమావతి, కుమారుడు చంద్రశేఖర ఆజాద్, కుమార్తెలు జ్యోతిర్మయి, రమాదేవి తదితర కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆకుల గాంధీ మాట్లాడుతూ రామిశెట్టి రోశయ్య సాహిత్య సేవలు, ఆయన జీవన ప్రయాణం సమాజానికి ఆదర్శమని అన్నారు. వందేళ్ల జీవితంలో ఆయన అందించిన సాహిత్య సేవలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని కొనియాడారు. రోశయ్య గారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.మున్నూరుకాపు ప్రముఖులు మాట్లాడుతూ పెద్దల ఆశీస్సులు, అనుభవాలు సమాజానికి అమూల్య సంపద అని పేర్కొన్నారు. రామిశెట్టి రోశయ్యలాంటి సాహితీవేత్తలను గౌరవించడం మనందరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పసుపులేటి శ్రీనివాసరావు, ఆల కృష్ణ, దేవిశెట్టి కృష్ణ, బుస కోటేశ్వరరావు, ఆకుల దుర్గాప్రసాద్, ఆకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా పర్యావరణ పరిరక్షణ అవగాహన సదస్సు






**కరీంనగర్ టౌన్ జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ రాంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో 'పర్యావరణ పరిరక్షణ , ప్రజల బాధ్యత' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు కంపక్స్ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లతో పాటు చాక్లెట్లను పంపిణీ చేశారు. విద్యార్థులందరికీ కంటి పరీక్షలను నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు.ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులకు బట్ట బ్యాగులను పంపిణీ చేశారు. పర్యావరణాన్ని కాపాడాలనే సంకల్పంతో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అదేవిధంగా, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికులకు చీరలను అందజేసి, వారి పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మ్యాడం శివకాంత్, సెక్రటరీ బట్టు వినోద్, ట్రెజరర్ మెతుకు కృష్ణ చైతన్య, లయన్ లంబు సుధాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు వంగల రవి గోపాల్, అప్పాల శ్రీనివాస్, మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కమలాపూర్ మండలంలో ఎరువులు, విత్తనాల దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు



**కమలాపురం, జూలై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు బుధవారం కమలాపూర్ మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీ బృందం ఏర్పాటు చేసి, మండలంలోని వివిధ ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించని ఫర్టిలైజర్ షాపులపై తాత్కాలికంగా అమ్మకాలను నిలిపివేశారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు విక్రయాలు చేపట్టవద్దని నిర్వాహకులకు సూచించారు.అదేవిధంగా, స్టాక్ బోర్డులను రైతులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని, విత్తనాలు మరియు ఎరువులను నిర్ణీత ధరలకు మాత్రమే విక్రయించాలని అధికారులు ఆదేశించారు. అధిక ధరలకు విక్రయించినట్లు తేలితే సంబంధిత దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల వ్యవసాయ అధికారి వేణు, ప్రత్యేక తనిఖీ బృంద సభ్యులు సునీల్ కుమార్, పద్మ, కవిత, శ్రీలత తదితర వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ 54వ డివిజన్ అశోక్ నగర్‌లో వీధి కుక్కల స్వైర విహారం.... భయం గుప్పిట్లో స్థానికులు...



Smart City KARIMNAGAR
గొట్టిముక్కుల ఉమారాణి వెంకట రమణ కార్పొరేటర్
GOTTIMUKKULA UMARANI VENKATA RAMANA Corporator
54వ డివిజన్ నగరపాలక సంస్థ, కరీంనగర్.
54th Division Municipal Corporation, Karimnagar
ఇ. నెం. 6-1-211, అశోక్‌నగర్, కరీంనగర్-505 001 (తెలంగాణ). సెల్: 7386544303.
Date: 01/07/2026
[illegible]
OFFICE OF THE MUNICIPAL CORPORATION INWARD SECTION KARIMNAGAR
గొట్టిముక్కుల ఉమారాణి కార్పొరేటర్, 54వ డివిజన్,

**కరీంనగర్ టౌన్ జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 54వ డివిజన్, అశోక్ నగర్‌లో వీధి కుక్కల బెడద తీవ్రస్థాయికి చేరుకుంది. కుక్కల స్వైర విహారంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, భయాందోళనలకు గురవుతున్నారు. ప్రధానంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, రోడ్డుపై నడిచే మహిళలు స్థానికులు కుక్కల దాడి భయంతో బయటకు రావడానికి జంకుతున్నారు. కుక్కలు గుంపులుగా వచ్చి ద్విచక్ర వాహనాలను వెంబడిస్తుండటంతో, చాలామంది కింద పడి గాయాలపాలవుతున్నారు. స్థానికంగా మాంసం విక్రయాలు జరగడం ఆ వ్యర్థాలను అక్కడే పడవేయడం వల్ల కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. వ్యర్థాలు తిని కొన్ని కుక్కలు దుర్వాసన కలిగి చర్మ ఊడి పోయి వాడల్లో తిరుగుతున్నాయి. డివిజన్లో సమస్య తీవ్రతరం కావడంతో 54వ డివిజన్ కార్పొరేటర్ గొట్టిముక్కుల ఉమారాణి వెంకట రమణ స్పందించారు. ఈ మేరకు బుధవారం రోజుననఆమె కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌కు ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. డివిజన్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అధికారులు తక్షణమే స్పందించి వీధి కుక్కల బెడదను నివారించాలని కార్పొరేటర్ గోట్టే ముక్కుల ఉమారాణి వెంకటరమణ, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అంకిత భావంతో విధులు నిర్వహించిన నోముల శ్రీనివాస్



**హైదరాబాద్, జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖలో గ్రేడ్ 2 ఈఓగా బాధ్యతలు నిర్వహించిన నోముల శ్రీనివాస్ కాచిగూడ లోని పూనంచంద్ గాంధి ధర్మశాల ఈఓగా పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా బుధవారం పూనంచంద్ గాంధీ ధర్మశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నోముల శ్రీనివాస్ ను దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కె.భాస్కర్, ఈఓ గ్రేడ్ 1 గుండా సురేందర్, ఈఓలు సుబ్రమణ్య శాస్త్రీ, బాను ప్రసాద్, బాలకృష్ణ, జితేందర్ రెడ్డి తదితరులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నోముల శ్రీనివాస్ అంకిత భావంతో విధులను నిర్వర్తించి ఆ పదవులకే వన్నే తెచ్చి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు.

# కరీంనగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుల విస్తృతస్థాయి సమావేశం




**కరీంనగర్ టౌన్ జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్‌లోని కొండా సత్యవతి గార్డెన్‌లో మాజీ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల భవిష్యత్తు దిశానిర్దేశంపై విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన ఉద్యమాలు, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



